క్లుప్తంగా

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ



మక్తల్: మండలంలోని పస్పుల, చిట్యాల గ్రామాల్లో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ వారి విద్య స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పలకలు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అర్గనైజర్ వాసుదేవారావు, హెచ్‌ఎం నవిత, రవీంద ర్‌రెడ్డి, లక్ష్మన్, నితిన్, విజయ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి తీరని లోటు..



మక్తల్: మండలంలోని దాసర్‌దొడ్డిలో బుధవారం సీపీఐఎంఎల్ నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. పలువురు మాట్లాడారు.. ఆయన 50ఏండ్ల పాటు విప్లవ ఉద్యమంలో ప్రజలకోసం ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సబ్‌డివిజన్ కార్యదర్శి భగవంతు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాస్కర్, రైతు సంఘం నాయకులు రాజు, వెంకటేష్, మైమూద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత..



నారాయణపేట రూరల్: క్రీడలు ఆడటంతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం లభిస్తుందని డీవైఎస్‌ఓ వెంకటేష్ అన్నారు. మండలంలోని కోటకొండ, కొల్లంపల్లి, జాజాపూర్, బొమ్మన్‌పాడు జెడ్పీ స్కూల్స్‌తో పాటు పట్టణంలోని గ్రౌండ్, గర్ల్స్ స్కూల్‌లలో బుధవారం క్రీడాపోటీలను నిర్వహించారు. జాతీయ విద్యా విధానం ప్రవేశపెట్టి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు గేమ్స్ డేగా నిర్వహించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పలు రకాల ఆటలు ఆడారు. ఆయా కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు, పీఈటీలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



మక్తల్: పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నూతన సభ్యులు లయన్ శరణప్ప సహకారంతో ఆయన కొడలు గీతాఅంబ్రేష్ జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కో–శాధికారి అంజన్‌ప్రసాద్, కోళ్ల వెంకటేష్, రఘు, రవికుమార్, నాగరాజు, మఠం వాదిరాజ్, రవికుమార్, పృథ్వీరాజ్, నాగరాజు, అశోక్, అంజిరెడ్డి, కట్ట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థి



ధన్వాడ: ఈ నెల 25నుంచి 28వ వరకు హర్యానా రాష్ట్రంలో జరిగే 42వ సీనియర్ మహిళ, పురుషుల జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలలో పాల్గొనేందుకు మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి కిషన్‌నాయక్ ఎంపికైనట్లు అకాడమీ కోచ్ డాక్టర్. రామ్మోహన్‌గౌడ్, ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. పాఠశాలలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుకుంటూ క్రీడలో రాణిస్తూ జాతీయ స్థాయిలో ఎంపికవడంపై సంతోషం వ్యక్తం చేశారు.

సాగునీటి కోసం ఎదురు చూపులు

మాగనూర్:వానాకాలం వరిసాగుచేస్తున్న రైతులు కాల్వ నీటికోసం సంగంబండ లోలెవల్ కెనాల్ సాగునీరు కోసం ఎదురు చూస్తున్నారు. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో పుష్కలంగా నీరు ఉన్న కాల్వనీరు మాత్రం అందడం లేదు. నీరు వదలాలని అధికారులను రైతులు కోరగా అధిక వర్షాలు కురుస్తుండటంతో కాల్వలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున నీరు వదలడం లేదంటున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు చివరి ఆయకట్టుకు చేరే విధంగా నీటిని కాల్వలు ద్వారా విడుదల చేయాలని కోరుతున్నారు.

నిద్రపోతున్న నిఘా!

- పనిచేయని సీసీ కెమెరాలు
- గ్రామాల్లో పెరిగిన దొంగతనాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- వినియోగంలోకి తేవాలంటున్న స్థానికులు



మాగనూర్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సీసీ టీవీ వ్యూ (ఫైల్)



మాగనూర్ అంబేడ్కర్ చౌరస్తాలో ఉన్న సీసీ కెమెరాలు (ఫైల్)

మాగనూర్: నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ఉపయోగం లేకుండా పోతున్నాయి. నేరాల నియంత్రణకు దోహద పడే సీసీ కెమెరాల నిర్వహణలో అధికారులు అలసత్వం చేయడంతో నేరాల ఛేదనలో అవాంతరాలు ఏర్పడుతున్నాయి. కొన్ని నెలలుగా మండల పరిధిలోని ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పనిచేయక అలంకార ప్రాయంగా మారాయి. మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా అందులో చాలా వరకు పనిచేయడం లేదు. సీసీ కెమెరాల మరమ్మతులతో పాటు వాటి నిర్వాహణ పోలీసులకు భారంగా మారింది.

నిర్వాహణ ఇబ్బందులు..

మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. సీసీ కెమెరాల తీగలను, సీసీ కెమెరాలను కోతులు ధ్వంసం చేస్తుండటంతో సీసీ కెమెరాల నిర్వాహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మాగనూర్ బస్టాండ్ చౌరస్తా, అంబేడ్కర్ చౌరస్తా, ఇండియాన్‌గ్యాస్ వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయి. మిగితా కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వాటికి కోతుల బెడద తప్పడం లేదు. ప్రస్తుతం ప్రధాన చౌరస్తాతో పాటు వర్కూర్, కొత్తపల్లి క్రాస్‌రోడ్డు మొదలగు కూడలీల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉంది.

కరువైన పర్యవేక్షణ..

పోలీసులకు నేర పరిశోధనలో సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి. కమ్యూనిటీ పోలిసింగ్ పేరిట పోలీసులు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో నేరం జరిగినప్పటి నుంచి కేసును ఛేధించేందుకు పోలీసులు తీవ్రంగా ఇబ్బందులు పడేవారు. సీసీ కెమెరాలు వచ్చాక వారి పని సులువైంది. క్లిష్టమైన కేసులను చాలా సులువుగా ఛేదిస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వాహణకు నిధుల కేటాయింపు లేకపోవడం పోలీసుశాఖకు తలనొప్పిగా మారింది. నిర్వాహణ, పర్యవేక్షణ సరిగ్గా లేక మరుగున పడిపోతున్నాయి. కొన్నిసార్లు సీసీటీవీలకు నింధితులు చిక్కిన కెమెరాల నాణ్యత డొల్లతనంతో వారిని గుర్తించలేకపోయిన సందర్భాలు ఉన్నాయి.

మండలంలో పలు దొంగతనాలు..

మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో దొంగలు తమ చేతివాటం చూపుతున్నారు. ఇటీవల మండల కేంద్రం పరిధిలోని ఎద్దుల దొంగతనం, మోటార్ల దొంతనంతోపాటు పలు చోట్ల దొంగతనాలు కూడా జరిగిగాయి. దీంతో ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. ఆందోళన మాని అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచిస్తున్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకునేలా అవగాహన కల్పిస్తున్నారు.

రెండు రోజుల్లో బాగుచేయిస్తాం..



మండల కేంద్రంలో దాతల సహాయంతో ఏర్పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాటిలో కొన్ని వినియోగంలో ఉన్నాయి. మిగితా కొన్ని కోతుల బెడద కారణంగా పలు సీసీ కెమెరాలు పని చేయడం లేదు. వీటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. త్వరలో వాటిని బాగుచేయించి సమస్య పరిష్కరిస్తాం.

– అబ్దుల్ ఖాదర్, ఎస్‌ఐ, మాగనూర్

ఏకాగ్రతతో వాహనాలు నడపాలి



మాట్లాడుతున్న ఎంవీఐ బోధిశ్రీ భూపతి

నారాయణపేట రూరల్: ప్రతి వాహన డ్రైవర్ విధుల్లో ఎంతో ఏకగ్రత కలిగి ఉండాలని ఆర్టీఏ కార్యాలయ ఎంవీఐ బోధిశ్రీ భూపతి అన్నారు. ఈ మేరకు.. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఈ నెల 30వరకు నిర్వహించే ప్రమాద రహిత వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో మద్యం సేవించొద్దని, సెల్‌ఫోన్ మాట్లాడరాదని, ప్రశాంత వాతావరణంలో డ్యూటీలో విధులు నిర్వహించాలన్నారు. వర్షాకాలం బ్రేకుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనం బయటకు తీసే ముందు వాహన కండిషన్ చెక్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తేనే సంస్థ మనుగడ సాధ్యపడుతుందని, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు అందరు కలిసికట్టుగా పనిచేస్తే తప్పకుండా ఆర్టీసీ లాభాల బాటలో ఉంటుందన్నారు. మహాలక్ష్మి స్కీంతో ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగిందని, అందుకు తగ్గట్లు బస్సులు నడిపిస్తూ సేవలు విస్తరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం లక్ష్మిసుధ, ఎంఎఫ్ చంద్రనాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



మక్తల్‌లో మొక్కలు నాటుతున్న ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి



మరికల్‌లో పండ్ల మొక్కలను నాటుతున్న తహసీల్దార్ సునిత

మక్తల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎస్‌ఐ భాగ్యలక్ష్మిరెడ్డి కోరారు. బుధవారం వనమహోత్సవ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ మొక్కను నాటి పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఐ–2 ఆచారి, పోలీస్ సిబ్బంది భాను తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడాలని తహసీల్దార్ సునిత, ఎంపీడీఓ పావని, ప్రత్యేక అధికారి నరేందర్ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం వివిధ రకాల పండ్ల మొక్కలను వారు నాటారు. మొక్కలను ఇప్పించిన ప్రతిభ ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ హన్మంతురెడ్డిని అధికారులు అభినందించారు. నాటిన మొక్కలను పాఠశాల ఉపాధ్యాయులు జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు మొక్కలు నాటి కాలుష్యం లేని వాతావారణం తయారు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు నాగరత్నమ్మ, మానోరంజిని, రాంరెడ్డి, హన్మంతురెడ్డి, ఆర్‌ఐ శ్రీశైలం, కార్యదర్శి శ్యామ్‌సుందర్‌రెడ్డి, నాయకులు రాజేష్, నరేష్‌గౌడ్, రవికిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆయకట్టు రైతులు అధైర్య పడొద్దు..



మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు

మరికల్: కోయిల్‌సాగర్ ఆయకట్టు రైతులు ఎవరూ కూడా అధైర్య పడ్డోదని, ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఈ నెల 26న ఎమ్మెల్యేలతో నీటిని విడుదల చేస్తామని కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్యమోహన్, కృష్ణయ్య, మండల అధ్యక్షుడు వీరన్న అన్నారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఉంధ్యాల స్టేజీ 1వద్ద ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా జూరాల నుంచి రావాల్సిన వరద నీరు ఆలస్యం కావడంతో కోయిల్‌సాగర్ నీటిని విడుదులలో ఆలస్యమైందన్నారు. ఈ విషయంపై రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల వ్యవధిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ నెల 26న కుడి, ఎడమ కాల్వలకు ఇద్దరు ఎమ్మెల్యేలతో సాగునీరు విడుదల చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామన్నారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు, శ్రీను, మల్లారెడ్డి, రామకృష్ణ, రఘు, సత్యన్న, కుర్మన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం



మక్తల్: మండలంలో 18నుంచి 59ఏళ్ల లోపు రైతులు ఆగస్టు 4వ తేదీలోగా రైతుబీమా దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ వైష్ణవి కోరారు. రైతుబీమా దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు. బుధవారం మండల పరిధిలోని బోందల్‌కుంట రైతువేదికలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి క్లస్టర్ పరిధిలో అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. శివకుమార్, వైష్ణవి, విజయ్, తదితరలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



మక్తల్ మండలానికి చెందిన రాజుల రాజారెడ్డి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంటంతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు, బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సాయంగా బుధవారం రూ. 25వేలు బాధితుడికి అందజేశారు. ఆయనతోపాటు మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, సత్యారెడ్డి, శివరాంరెడ్డి, లింగారెడ్డి, ఎం.బాల్‌రాంరెడ్డి తదితరలు ఉన్నారు.

222 నంబర్‌ను సర్వే చేసిన అధికారులు



సర్వేచేస్తున్న జిల్లా సర్వే అధికారి గిరిధర్

మద్దూరు: మండల కేంద్రంలోని సర్వే నంబర్ 222ను బుధవారం సర్వే అధికారులు సర్వే చేశారు. ఈ నంబర్ ప్రభుత్వ భవనాల కోసం గతంలో ఐదు ఎకరాల స్థలాన్ని అప్పగించారు. ఈ స్థలం అక్రమణకు గురైందనే ఫిర్యాదు మేరకు అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే చేస్తున్నట్లు సర్వే ఏడీ గిరధర్ తెలిపారు. ప్రస్తుతం ఈ సర్వే నంబర్ ఎక్కడి వరకు ఉంది అనేది మాత్రమే చూశామని తెలిపారు. గతంలో ఈ భూమి అప్పగింతకు సంబంధించిన పత్రాలు ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్‌లో ఉన్నందున వాటికి తెప్పించి మా సిబ్బందితో మరోసారి సర్వే చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి పత్రాలతో సమగ్రమైన సర్వేచేసి అదనపు కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు. సర్వేలో డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్ మూసా, మండల సర్వేయర్ మునీందర్ పాల్గొన్నారు.

ఊరడమ్మ గ్రామ దేవతకు బోనాలు



బోనాలతో ఆలయం చుట్టు ప్రదక్షణలు చేస్తున్న మహిళలు

కోస్గి: ఆషాఢ మాసం సందర్భంగా ప్రతియేటా నిర్వహించే బోనాల వేడుకల్లో భాగంగా పట్టణ నడిబోడ్డున వెలిసిన ఊరడమ్మ గ్రామ దేవతకు బుధవారం బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు కాలనీలకు చెందిన మహిళలు బోనాలతో ర్యాలీ వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమరించి మొక్కులు చెల్లించారు. అనంతరం భక్తులు అమ్మవారికి కోడి పుంజులను బలిచ్చి తమ కోర్కెలు తీర్చాలని అమ్మవారికి చెల్లించుకున్నారు.

అధునాతన పద్ధతులతో అధిక దిగుబడులు



పత్తిపంటను పరిశీలిస్తున్న ఏఓ మిథిన్ చక్రవర్తి

మక్తల్: రైతులు అధునాతన పద్ధతులు అవలంభిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏఓ మిథిన్ చక్రవర్తి అన్నారు. ఈమేరకు.. బుధవారం మండలంలోని కర్ని, పారేవుల, భగవాన్‌పల్లి తదితర గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నేపథ్యంలో పత్తి, వరి పంటల్లో చీడ, పీడల నివారణ, తెగుళ్ల నుంచి రక్షణ గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ విజయ్, వీణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరగాలి



ఊట్కూరు ఆస్పత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ సాభాగ్యలక్ష్మి

ఊట్కూరు: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రసవాలు పెరగాలని డీఎంహెచ్‌ఓ సౌభాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం ఊట్కూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య, ఎన్‌సిడిఏ విధానం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుబాటులో ఉండాలని.. మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు భవాని, శ్రీలత, వైద్య సిబ్బంది విజయ్‌కుమార్, మణిమాల, నర్సింహులు, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

షీటీంపై అవగాహన కలిగి ఉండాలి..



అవగాహన కల్పిస్తున్న కానిస్టేబుల్ బాలరాజు

నారాయణపేట రూరల్: బాలికలు, మహిళలకు అండగా షీటీం ఉన్నట్లు షీ టీం కానిస్టేబుల్ బాలరాజు తెలిపారు. బుధవారం పట్టణ శివారులోని శ్రీ బాలాజి ఐటీఐ కళాశాలలో అవగాహన కల్పించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, మాట్లాడినా, బెదిరించినా వారి వివరాలను షీ టీం సభ్యులకు తెలపాలన్నారు. ఫిర్యాదు చేసే వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 871267039 8కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల వలలో పడే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలను నడిపించరాదని, విపత్తు నివారణ చట్టం అమలులో ఉన్నందున నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతోపాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. కార్యక్రమంలో షీటీం బృంద సభ్యురాలు నమీనా, చెన్నయ్య కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కృష్ణా: మండలంలోని ఇటీవల కురుస్తున్న వర్షానికి కృష్ణానది ప్రవాహం ఉప్పెనలా ఉప్పొంగుతుండడంతోపాటు ప్రస్తుతం కర్ణాటకలోని నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి బుధవారం రాత్రికి 2లక్షల 30వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో నది పరివాహక ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. మరోపక్క స్థానిక ఎస్‌ఐ ఎండీ నవీద్ తన సిబ్బందితో నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ, అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. కాగా బుధవారం ఈ విషయంపై నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. కాగా వారు విడుదల చేసిన నీరు గురువారం మధ్యాహ్నం మన తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. దీంతో మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ కోరారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఆత్మకూర్: పట్టణంలోని ముస్లింల ఖబ్రస్తాన్ (శ్మశానవాటిక)లో సమాధుల ధ్వంసం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ముస్లిం సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ రాజు, కమిషనర్ నాగరాజులకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. వాహేద్, ఉస్మాన్, నిరంజన్, ఫేరోజ్, ఉన్నారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అవసరం

కొత్తకోట రూరల్: పట్టణ కేంద్రంలోని కేపీఎస్ స్కూల్‌లో బుధవారం వివిధ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. హెడ్ బాయ్‌గా, హెడ్ గర్ల్‌గా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలు అందజేసినట్లు డైరెక్టర్ చంద్రహాసన్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా ఆరెంజ్, రెడ్, బ్లూ, స్పోర్ట్స్ ఇన్‌చార్జీలకు కెప్టెన్, వైస్ కెప్టెన్‌లకు బ్యాడ్జీలు ఇచ్చి అభినందించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. చైర్మన్ డాక్టర్ ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నారాయణపేట రూరల్:అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాలను ఆపలేరని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పేటలో పలువురుని పోలీసులు అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించిన సందర్భంగా వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



పేటలో బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద మొక్కలు నాటుతున్న నాయకులు

నారాయణపేట: బీఆర్‌ఎస్ మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖను ఎంతో అభివృద్ధి చేసి విదేశాలలో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఐటీ రంగంలో ఎంతో అభివృద్ధి చేసి అందరి మన్నలు పొందరన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గురులింగప్ప, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కన్నా జగదీష్, నాయకులు సుదర్శన్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాంరెడ్డి, బుల్లెట్ రాజు, సురేందర్ రెడ్డి, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మహమూద్ అన్సారి, ఫెరోజ్, చాంద్, వాహిద్ పాల్గొన్నారు.

కోస్గి: మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు, ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్యాసం రామకృష్ణ, సంపల్లి కౌన్సిలర్ జనార్ధన్‌రెడ్డి, నాయకులు వెంకట్ నర్సింహులు, బుగ్గప్ప, చైతన్యగౌడ్ పాల్గొన్నారు.

మక్తల్: మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలో నాయకులు పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ చైర్మన్ నర్సింహాగౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, నర్సింహ, తిరుమలేష్‌గౌడ్, సాగర్, చిన్నహన్మంతు, మల్లికార్జున్, శివారెడ్డి, నేతాజీరెడ్డి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలల సమయంలో బస్సులు నడపాలి..

మక్తల్: పాఠశాలల సమయంలో ఆర్టీసీ బస్సులను నడపాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం జరిగిన అసెంబ్లీ నేపథ్యంలో రవాణ శాఖమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలలు ప్రారంభమయ్యే సమయంలో విద్యార్థులకు పాఠశాలల సరియైన సమాయాల్లో బస్సులను నడపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కొన్ని కొత్త బస్సులు వేస్తామని ఆ సమయంలో కొత్తరూట్‌లో నడిపించాలని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

సైబర్ నేరగాళ్లపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ నరేందర్

ఆత్మకూర్: అపరచిత వ్యక్తుల ఫోన్‌కాల్స్‌కు స్పందించకూడదని, ఓటీపీ తదితర వివరాలను ఇతరులకు ఇవ్వకూడదని ఎస్‌ఐ నరేందర్ అన్నారు. బుధవారం ఆత్మకూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. లాటరీ తగిలిందని, ఓటీపీ చెప్పమని, బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని, మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి డబ్బులు ఇవ్వాలంటూ భయపెడతారని ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఏఎస్‌ఐలు బీచుపల్లి, రోషన్న, సిబ్బంది యుగంధర్, బాలరాజు, ఉన్నారు.